జనం చల్లగా.. రైతు హాయిగా!

● వేసవిలో పుచ్చ సాగుతో లాభాలు ఆర్జిస్తున్న రైతులు ● అనమనమూరులో 30 ఎకరాల్లో సాగు
● ఊపందుకున్న పుచ్చ వ్యాపారం ● ఎంతో మందికి ఉపాధి



మేదరమెట్ల:

ఈ వేసవిలో ఎండలు ఇప్పటికే దడ పుట్టిస్తున్నాయి. అంతా చల్లదనం కోసం పాట్లు పడుతున్నారు. ఒంట్లో వేడి తగ్గించుకోవడానికి రక రకాల మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ కోవకు చెంది నదే పుచ్చకాయ. అధికశాతం నీరు, ఖనిజ లవణా లతో వేసవి తాపం తీర్చే పుచ్చ ఎండాకాలంలో రారాజే. ఇలాంటి పంటను కొరిశపాడు మండలం లో రైతులు సాగు చేస్తూ ఉపాధి పొందుతున్నారు.

పుచ్చకాయలని ఇష్టపడనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎండలో తిరిగేవారితో పాటు ఇంట్లో ఉన్న వారు కూడా మండువేసవిలో పుచ్చకా యలు తింటూ సేదతీరుతుంటారు. ప్రస్తుతం భానుడి ప్రతాపం రోజురోజుకూ ఉగ్రరూపం దాల్చుతుండటంతో మండలంలోని ప్రజలు వం టికి చలువ చేసే పానీయాలు, ఆహార పదార్థాల కోసం వెతుకుతున్నారు.

పుచ్చసాగు ఇలా..

పుచ్చసాగు చేసే రైతులు ఎకరాకు అరకేజీ విత్తనాలు భూమిలో నాటాల్సి ఉంటుంది. విత్తన ధర సుమారు కిలో రూ.4 నుంచి రూ. 6 వేలు ఉం టుంది. డిసెంబరు నుంచి ఫిబ్రవరి నెలల్లో సాగుచే సుకోవచ్చు. భూమిలో విత్తనాన్ని విత్తినప్పటి నుం చి 90 రోజుల్లో కాపు వస్తుంది. బలమైన పొలంలో ఎకరాకు 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి ఆశించవచ్చు. టన్ను పుచ్చకాయలు రూ.8 నుంచి రూ. 15వేలు ధరపలుకుతుంది. పుచ్చ పంటకు వారం వారం నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుంది. ఎకరాలో పుచ్చసాగు చేసేందుకు సుమారు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చు అవుతుంది. తేలికపాటి నేలలు, ఇసుక నేలల్లో ఈ పంటను సాగు చేసుకోవచ్చు. వేసవి వస్తుందంటే చాలు రైతులు పుచ్చ సాగు చేసేందుకు ఏఏటికాఏడు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. మొదట్లో నాలుగైదు ఎకరాల్లో సాగు చేపట్టిన పుచ్చ ఇప్పుడు ఒక్క అనమనమూరు గ్రామంలోనే సుమారు 30 ఎకరాల్లో సాగు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు.

పదుల సంఖ్యలో బండ్లు..

గత నెల రోజుల నుంచి మండలంలోని పలు గ్రామాల్లో పుచ్చకాయల వ్యాపారాలు జోరందుకుం ది. పేదవారికి అందుబాటులో ఉన్న ఈ కాయలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వేసవిలో పుచ్చ కాయల వ్యాపారం చేసుకుంటున్న చిరువ్యాపా రులు మండలంలో ఇరవై మందికి పైగా ఉన్నారు. గ్రామాల్లో తోపుడు బండ్లు, ఆటోల్లో తిరుగుతూ పుచ్చకాయలు విక్రయిస్తున్నారు. ఎండ వేడి నుంచి శరీరాన్ని చల్ల బరుచుకునేందుకు, వేసవి తాపానికి కాస్త ఉపశమనం పొందేందుకు గాను శీతల పాని యాలను తాగకుండా పుచ్చముక్కలు తినడం ఎం తో మంచిదని వైద్యులు కూడా సూచిస్తున్నారు.

దూరప్రాంతాల నుంచి వచ్చి కొనుగోళ్లు

జిల్లా చుట్టు పక్కల ప్రాంతాలైన గుంటూరు, విజ యవాడ, చిలకలూరి పేట, చీరాల ప్రాంతాలకు చెందిన చిన్న వ్యాపారులు కొరిశపాడు మండలం లోని అనమనమూరు గ్రామానికి వచ్చి పుచ్చకా యలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.



అనమనమూరులో పుచ్చ సాగు



పుచ్చకాయల వ్యాపారం ఇలా..

బైక్‌ను ఢీకొన్న కారు

● బైక్ నడుపుతున్న వ్యక్తికి గాయాలు



గాయపడిన వెంకట్రావును వైద్యశాలకు తరలిస్తున్న దృశ్యం

మేదరమెట్ల: మేదరమెట్ల వైపు నుంచి ఒం గోలు వైపు వెళుతున్న మోటారు బైక్‌ను వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని కారు ఢీ కొంది. ఈ సంఘటన మేదరమెట్ల దక్షిణ బైపాస్ ప్రాంతంలోని భ్రమర టౌన్‌షిప్ సమీపంలో బుధవారం జరిగింది. హైవే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. చీరాలకు చెందిన కె. వెంకట్రావు మేదరమెట్ల నుంచి చీరాలకు మోటారు బైక్‌పై వెళు తున్నాడు. బైక్ భ్రమర టౌన్‌షిప్ సమీపానికి వెళ్లగానే వెనుక నుంచి వచ్చిన కారు.. బైక్‌ను ఢీ కొట్టి వెళ్లిపోయింది. బైకుపై ఉన్న వెంక ట్రావు రోడ్డుపై పడిపోవడంతో రక్తగాయా లయ్యాయి. హైవే అంబులెన్స్‌లో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీ సులు తెలిపారు.

క్లుప్తంగా

పాలీసెట్ ప్రవేశాల గడువు పెంపు

అద్దంకి: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వ హించే పాలీసెట్ 2025 దరఖాస్తు గడువు మంగ ళవారంతో ముగిసిన నేపథ్యంలో 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వి. లాజరస్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాల.. సింగరకొండలో సంప్రదించాలని కోరారు. వివరాల కోసం 9705518378 సంప్రదించాలని తెలిపారు.

పాఠశాలల ప్రొఫైల్ సిద్ధం చేయండి



మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి గంగాధర్‌రావు

అద్దంకి: ప్రతి పాఠశాలకు సంబంధించిన ప్రొఫైల్ సిద్ధంగా ఉంచాలని చీరాల ఉప విద్యా శాఖాధికారి గంగాధర్‌రావు అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లా డారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తరువాత తరగతికి ప్రమోట్ చేసేందుకు అవస రమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు అందరితో కలిసి అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. గణితం, సోషల్, సైన్స్ క్లబ్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ



పాఠశాలలో ఆర్వో ప్లాంటు ప్రారంభిస్తున్న సత్యనారాయణ తల్లిదండ్రులు

యద్దనపూడి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఎంఈఓ చిలుకూరి గోపి అన్నారు. బుధవారం అనంత వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాఠశాల పూర్వవిద్యార్థి మురుకొండ సత్యనారాయణ రూ.75 వేలలతో ఏర్పాటు చేసిన ఆర్వోవాటర్ ప్లాంట్‌ను సత్యనారాయణ తల్లిదండ్రులైన రోశయ్య, శివకుమారి దంపతులు ప్రారంభిం చారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.రాఘవరెడ్డి మాట్లాడుతూ దాత మురుకొండ సత్యనారాయణ ఐదు సంవత్సరాల క్రితం విద్యార్థుల సౌకర్యార్థం రూ.40 వేలు వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారని అలాగే ప్రతి సంవత్సరం వింజనంపాడు నుంచి అనంతవరం పాఠశాలకు వచ్చే విద్యార్థుల సౌక ర్యార్థం ఆటోఖర్చుల నిమిత్తం ప్రతి సంవత్సరం రూ.40 వేలు పాఠశాలకు అందజేస్తున్నట్లు తెలి పారు. దాత తల్లిదండ్రులను పాఠశాల సిబ్బంది సత్కరించారు. పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, కోశా ధికారి మానుకొండ సాంబశివరావు, మండవ నరేంద్ర, పెదవల్లి రమేష్, రామేశ్వరావు,ప్రసాద్ సుబ్బారావు, రత్తయ్య, అప్పారావు పాల్గొన్నారు.

సముద్రంలో వేట నిషేధం



మత్స్యకారులకు సూచనలిస్తున్న మత్స్య సహాయకులు

చీరాల టౌన్: సముద్రంలో మత్స్య సంతానో త్పత్తి పెరుగుదల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు ఏప్రిల్ 15 నుంచి జూన్ 15వరకు నిర్వహిస్తున్న వేట నిషేధం ఆజ్ఞలను మత్స్యకా రులు విధిగా పాటించాలని మత్స్య సహాయకులు డార్విన్, మరియదాస్ సూచించారు. బుధవారం వాడరేవులోని సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సముద్రంలో వేట సాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరిం చారు. సాగరమిత్రలు ప్రియాంక, తేజస్విని పాల్గొన్నారు.

అంకయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

చినగంజాం: అంబేడ్కర్ నగర్‌లో ఇటీవల మరణిం చిన వైఎస్సార్ సీపీ కార్యకర్త బడుగు అంకయ్య కుటుంబానికి మండల సర్పంచుల సంఘం అధ్య క్షుడు ఆసోది బ్రహ్మానంద రెడ్డి ఆర్థిక సహాయం అం దించారు. బుధవారం అంబేడ్కర్ నగర్‌లోని అం కయ్య ఇంటికి వెళ్లి రూ. 5 వేలు నగదు వారి కుటుం బ సభ్యులకు అందజేసి పరామర్శించారు. అల్లరి శ్యాంబాబు, మేడికొండ బాబురావు, కందుల విజ యబాబు, తొట్టెంపూడి తిరుపతిరావు, కృష్ణ, రమేష్ రెడ్డి ,హేమంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న బ్రహ్మానంద రెడ్డి తదితరులు

ప్రకృతి వ్యవసాయమే రక్ష

వేటపాలెం: ప్రతి రైతూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగు వేయాల్సిన అవసరం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో గల సమా వేశం హాల్లో ప్రకృతి వ్యవసాయంపై బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మహిళా సంఘాలు ఈ ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో చాలా సైన్స్ ఉం దన్నారు. చీరాల డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, ఏఓ ఐ. కాశీవిశ్వనాథ్, హెచ్ఓ అలేఖ్య, ఏడీఏ భాస్కరరావు, ఏపీఎం అంజిబాబు, మండల సమా ఖ్య అధ్యక్షురాలు సీతారావమ్మ పాల్గొన్నారు.

బల్లికురవ: వరి, కూరగాయలు, పప్పులు.. రసాయనిక ఎరువులు, పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయంలో పండించాలని మార్టూరు ఏడీఏ కేవీ శ్రీనివాసరావు వెల్లడించారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవ సాయం ఖరీఫ్ ప్రణాళికలపై వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు సిబ్బంది గ్రామైక్య సంఘాలకు అవగాహనతో శిక్షణ సమావేశం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు, వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి, ఏపీఎం డి. రాజారావు, రమాదేవి పాల్గొన్నారు.

ఇంకొల్లు (చిన్నగంజాం): రైతులు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలని పర్చూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. మోహన్ రావు అన్నారు. ఇంకొల్లు మండల మహిళా సమాఖ్య భవనంలో బుధవారం పకృతి వ్యవసా యంపై సూచనలు ఇచ్చారు. ఇంకొల్లు మండల వ్యవసాయ అధికారి పి. వేణుగోపాల్, ఏడీఏ మోహన్ రావు, ఇంకొల్లు మండలం వ్యవసాయ అధికారి వేణుగోపాల్ సూచనలు ఇచ్చారు. ఆదర్శ రైతులు బ్రహ్మారెడ్డి..రామిరెడ్డిలను సన్మానించారు. ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ సిబ్బంది శ్రీనివా సరావు, యాంటీ వెంకటేశ్వర్లు వెలుగు సీసీలు, యూనిట్ ఇన్‌చార్జి వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: ప్రకృతి వ్యవసాయంతో లాభసాటి వ్యవసాయం చేకూరుతుందని అద్దంకి వ్యవసాయ సంచాలకులు కె. ధనరాజ్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవ సాయ అనుబంధ శాల పరస్పరస్పర సహకార కార్యక్రమంలో మాట్లాడారు. మండల వ్యవసా యాధికారి కె. వెంకటకృష్ణ, ఏపీఎం కోటేశ్వరరావు, నరివెట్టి రమేష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



ప్రథమ స్థానం సాధించిన బూదవాడ పాఠశాల విద్యార్థులు

జె.పంగులూరు: మండలంలోని కోటపాడు గ్రామం లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశా లలో పేర్ని సుబ్బయ్య మెమోరియల్ అధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి స్పెల్‌బీ, సెన్స్ క్విజ్ విజేతలకు బుధవారం బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు వీరనారా యణ, మాజీ సర్పంచ్ తాటి సుబ్బారావు, ఎస్ఎం సీ చైర్మన్ వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా టాపర్లకు అభినందనలు



టాపర్లకు అభినందనలు తెలియజేస్తున్న అధ్యాపక బృందం

చీరాల అర్బన్: ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నిలచిన విద్యార్థులకు అధ్యాపకులు అభినందనలు తెలిపారు. బుధవారం చీరాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు కె. ధాత్రీశ్రీ (బైపీసీ 975/1000), బి. అనూష (సీఎస్ఈ 977/1000), ఎం. బ్లెస్సీ (430/440), భావన రామేశ్వరి (487/500)లను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. స్నేహలత ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.

న్యాయవాది విజయకుమార్‌కు సత్కారం

చీరాల రూరల్: చీరాల బార్ అసోసియేషన్ ఉపాధ్య క్షుడిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన న్యాయవాది బండ్లమూడి విజయకుమార్‌ను రాష్ట్ర దళిత మహాసభ, అంబేడ్కర్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్, గౌరవాధ్యక్షుడు పులిపాటి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు మాట్లాడారు. చీరాల బార్ అసోసియేషన్‌లో ఉపాధ్యక్షుడిగా దళిత న్యాయవాది విజయకుమార్ గెలుపొందడం ఆనం దంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న బడుగు, బల హీనవర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అం దించాలని కోరారు. మేరుగు రమేష్, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు డి. విజయకుమార్ రెడ్డి, ఎస్. కెనడీ, ప్రేమ్‌సాగర్, నిరంజన్, శాస్త్రి, సోని, యోహాను, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

చీరాల అర్బన్: అగ్ని సురక్షిత భారత దేశానికి ప్రతి ఐక్యమవ్వాలని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి వీవీ రామకృష్ణ అన్నారు. బుధవారం గొల్లపాలెంలోని శ్రీబాలాజీ టవర్స్‌లో నివాసముంటున్న ప్రజలకు, గృ హిణులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నుంచి ఎలా రక్షించుకోవాలో వివరించారు. అపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ కృష్ణకుమార్, చీరాల అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వాసవీ క్లబ్ ధ్యేయం సేవ

వేటపాలెం: వాసవీ క్లబ్ ధ్యేయం సేవా కార్యక్ర మాలు అని వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ చుండూరి గ్రాయత్రి పేర్కొన్నారు. స్థానిక వన్‌వే రోడ్డులో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ చలివేంద్రం ప్రాంభించారు. జిల్లా గవర్నర్ గాయ త్రీని సన్మానించారు. గట్టా రమేష్, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



పంగులూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు



దగ్గుబాడులో ఆరోగ్య నియమాలను వివరిస్తున్న ఇంకొల్లు సీడీపీఓ ఝాన్సీ

దగ్గుబాడు (కారంచేడు): వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, ఇంటి పరిసరాల పరిశుభ్రత కూడా ప్రజ లకు ఎంతో అవసరమని ఐసీడీఎస్ ఇంకొల్లు ప్రాజెక్టు సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ అన్నారు. బుధవారం దగ్గుబాడు గ్రామంలోని పలు అంగన్ వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం ద్వారా ఉచి తంగా అందించే పౌష్టికాహారం ఎలా సరఫరా అవు తుంది, దానిలోని నాణ్యతలను పరిశీలించారు. అనంతరం గర్భిణులు, తల్లులను కలిసి పౌష్టికాహా రంను ఎలా వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకు న్నారు. ఐరన్ మాత్రలు, సిరప్‌లు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా ఎలా కడుక్కోవాలో తెలియజే శారు. స్వర్ణ సెక్టార్ సూపర్‌వైజర్ సునీత పాల్గొన్నారు.

జె.పంగులూరు: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని పంగు లూరు ఎంపీడీఓ కె. స్వరూపరాణి అన్నారు. బుధ వారం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల సమావేశ హాల్లో ప్రసంగించారు. పంగులూరు సర్పంచ్ గుడిపూడి నాగేంద్ర, సూపర్‌వైజర్ ఇందిర, అరుణాదేవి, రమాదేవి, పద్మజ పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారు చేయాలి



సెంటర్‌ను ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజ్యలక్ష్మి

మేదరమెట్ల: గృహాల నుంచి సేకవరించిన వ్యర్థాలతో సంపదను సృష్టించడం కోసం ప్రతి ఒక్కరూ సహక రించాలని ఎంపీడీఓ రాజ్యలక్ష్మి అన్నారు. లోకల్ ట్రైనింగ్ సెంటరును మేదరమెట్ల చెత్త సంపద కేంద్రం వద్ద బుధవారం నిర్వహించారు. మండలంలోని ఐదు గ్రామాలకు చెందిన ఈవోలు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు. గురువారం నిర్వహించనున్న లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో మండలంలోని ఎనిమిది గ్రామాలకు చెందిన ఈవోలు క్లాప్‌మిత్రలు పాల్గొం టారని తెలిపారు. సేకరించిన తడిచెత్త, పొడి చెత్త ద్వారా వర్మికంపోస్టు ఎలా తయారు చేయడం అనేది జీరో వేస్ట్ మేనేజ్మెంట్ విధానాన్ని వారికి వివరించారు. ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ వెంకటర మణ, సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, ఈవోపీఆర్‌డీ చం ద్రశేన్, ఈవో లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

ఎల్‌టీసీ సెంటర్ ప్రారంభం

సంతమాగులూరు(అద్దంకి): కామేపల్లి గ్రామంలో సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ టి. రమేష్ ఎల్ టీసీ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. పం చాయతీరాజ్ కమిషనర్.. జిల్లా గ్రామపంచాయతీ అధికారి ఆదేశాల మేరకు, ఈ సెంటర్‌లో వర్మి కం పోస్టు తయారీ.. పారిశుధ్యంపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో కామేపల్లి సర్పంచ్ జి. విజయలక్ష్మి, విస్తరణాధికారి నల్లూరి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్‌ను పాఠశాలల్లో చేర్పించాలి

యద్దనపూడి: బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీఓ లక్ష్మీనారా యణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీడీపీఓ సుభద్ర అధ్యక్షతన స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్, ట్రాన్సిషన్ , జీరో డ్రాపౌట్లను నిర్దేశించుకొని బాలకార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దటంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీలో ఉన్న యూకేజీ పిల్ల లను 1 వ తరగతిలో చేర్చేలా చర్యలు చేపట్టాల న్నారు. ఎంఈఓ చిలుకూరి గోపీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, క్లస్టర్ ప్రధానోపాధ్యా యులు ఎం. దేవేంద్ర, ఆయా గ్రామాల వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ లక్ష్మీనారాయణ

వర్షం రాకతో చిత్తడిమయం



కారంచేడులో కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారిన ఎస్టీ కాలనీలోని రహదారి



కారంచేడులో బురదగా మారిన ఎన్టీఆర్ నగర్ రహదారి

కారంచేడు: వేసవిలో అల్లాడిపోతున్న ప్రజలకు బుధవారం వేకువజామున కురిసిన అకాల వర్షం తో సేదతీరారు. ఊహించని విధంగా వేకువజా మున కురిసిన వర్షం ఒక వైపు ప్రజలకు చల్లద నాన్ని అందిస్తే.. అదే వర్షంతో రోడ్లు బుర దమయం కావడంలో జనం అవస్థలు పడ్డారు. మండల కేంద్రమైన కారంచేడులోని పలు ప్రాం తాల్లో కురిసిన ఈ వర్షానికి లోతట్టు ప్రాంతా బురద బురదగా మారాయి. పుట్టాయిపాలెం ప్రాంతంలోని రహదారులు, ఎస్టీ కాలనీ రహదారులు, ఎన్టీఆర్ నగర్ కాలనీ రహదా రులు, వ్యవసాయ పొలాలకు వెళ్ళే రహదారులు అలా మారాయి.

ప్రధానంగా ఎన్టీఆర్ నగర్ కాలనీలోని రహదా రుల్లో ప్రయాణించే ద్విచక్రవాహనదారు జారి పడి పోయారు. వేసవి కాలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జగరడంతో రహదారులు మట్టితో నిండిపోయాయని..వర్షం దెబ్బకు బురదగా మారిందని ప్రజలు చెబుతున్నారు. సమస్య పరి ష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, కాలనీ వాసులు కోరుతున్నారు.

అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలి

జె.పంగులూరు: అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి మండల అభి వృద్ధికి పాటు పడాలని ఎం పీడీఓ స్వరూపారాణి అన్నారు. పంగులూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ తేళ్ళ నాగమ్మ అధ్యక్షతన జరిగింది. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ నిధులు నేరుగా అందుతున్నాయన్నారు. కౌలు రైతు కౌలు గుర్తింపు కార్డులు విధిగా తీసుకోవాలని మండల వ్యవసా యాధికారి డి. సుబ్బారెడ్డి అన్నారు. పశువైద్యులు మురళీ కృష్ణ, పంగులూరు వైద్యులు బాలరాజేశ్వరి, మండల విద్యాశాఖ అధికారి జి. వీరాంజనేయులు, విద్యుత్ శాఖ జేఈ ఆంజనేయులు, ఈఓఆర్డీ సుమంత్ తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ స్వరూపరాణి

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

బల్లికురవ: ఈదురుగాలుల ప్రభావంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షం ప్రభావానికి నేలవాలిన బొప్పాయి, అరటి, మామిడి తోటలను వ్యవసాయశా ఖ, ఉద్యానవన శాఖ ప్రతినిధులు బుధవారం పరిశీలించింది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికందే దశలో నేల పాలయ్యాయని రైతులు వివరించారు.